HICON SERIES

CLASS 3 TERM-1

# తెలుగు భారతి

## LESSON 2






CLICK HERE TO ACTIVATE

LESSON

# 2. అత్యాశ



అనగనగా ఒక పెద్ద అడవి ఉండేది. ఆ అడవిలో పెద్ద పెద్ద చెట్లు, పొదలు ఉండేవి. జింకలు, దుప్పులు, పులులు, సింహాలు, ఏనుగులు వంటి అనేక జంతువులు ఉండేవి. అదే అడవిలో అత్యాశగల ఒక నక్క ఉండేది.

ఒక రోజు ఆ నక్క ఆహారం కోసం బయలుదేరింది. ఎంతదూరం వెళ్ళినా దానికి కొంచెం కూడా ఆహారం లభించలేదు. నిరాశ చెందక మరికొంతదూరం ముందుకు నడిచింది. అప్పుడు దానికొక మాంసం ముక్క దొరికింది. ఆ మాంసం ముక్కను నోట కరచుకొని బయలుదేరింది. మరికొద్ది దూరంలో దానికి మరో మాంసం ముక్క కనిపించింది.

ఆహా! ఈ రోజు ఎంత అదృష్టం అనుకొంటూ దాన్నికూడా నోట కరుచుకొంది. నది ఒడ్డున తిందామని నక్క బయలుదేరింది. అది అనుకోకుండా నది అవతలి ఒడ్డుకు చూచింది. దానికి ఆవలి ఒడ్డున చచ్చిపడి ఉన్న జింక కనిపించింది.

దాన్ని కూడా తెచ్చుకొందామని నీటిలోకి దిగి అవతలివైపుకు ఈదసాగింది. నోట్లోని మాంసం ముక్కలు నీళ్ళలో పడిపోయాయి. " ఈ ముక్కలు పోతేపోయాయి అవతలివైపు చచ్చిపడి ఉన్న జింక ఉంది కదా !" అని నది దాటి వెళ్ళింది. చచ్చిన జింకను లాక్కుంటూ నదిలో నుంచి ఇటువైపుకు ఈదుకొంటూ రాసాగింది.



ఆ నదిలో ఒక మొసలి ఉంది. ఆ మొసలి నక్క రాకను గమనించింది. నక్క దగ్గరకు రాగానే అమాంతం దానిపై బడి దానిని, దాని నోటిలోని జింకను తినేసింది.

నీతి :- ఆశ ఉండవచ్చును కానీ, అత్యాశ ఉండరాదు.

# అభ్యాసము

## I. అర్థాలు :

| | | |
|---|---|---|
| అత్యాశ | = | ఎక్కువ ఆశ |
| పొదలు | = | గుబురుగా ఉండే చెట్లు |
| నిరాశ | = | నిరుత్సాహం |
| ఆవలి | = | అవతలి |
| లాక్కుంటూ | = | ఈడ్చుకుంటూ |
| గమనించుట | = | చూచుట |

## II. వ్యతిరేకపదాలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| దూరం | × | దగ్గర | అదృష్టం | × | దురదృష్టం |
| అవతలి | × | ఇవతలి | చచ్చిన | × | బ్రతికిన |
| రాక | × | పోక | | | |

## III. ఏకవచనం - బహువచనం

| | | | | | |
|---|---|---|---|---|---|
| అడవి | - | అడవులు | చెట్టు | - | చెట్లు |
| నది | - | నదులు | మొసలి | - | మొసళ్ళు |
| నోరు | - | నోళ్ళు | | | |

## IV. క్రింది వాక్యాలలో తప్పు ( × ) ఒప్పు ( ✓ ) లను బ్రాకెట్లలో గుర్తించండి.

1. అడవిలో ఒక మోసకారి నక్క ఉండేది. (      )
2. ఆవలి ఒడ్డున చచ్చిపడి ఉన్న జింక కనబడింది. (      )
3. నోట్లోని మాంసపు ముక్కలను మొసలి తిన్నది. (      )
4. ఆ మొసలి నక్క రాకను గమనించింది. (      )

## V. క్రింది ఖాళీలను పూరించండి.

1. ఆ అడవిలో పెద్ద పెద్ద చెట్లు ____________________ ఉండేవి.
2. అప్పుడు దానికొక ____________________ ముక్క దొరికింది.
3. ____________________ ఒడ్డున తిందామని నక్క బయలుదేరింది.
4. ఆ నదిలో ఒక ____________________ ఉంది.

VI. సరైన జవాబుకు ముందున్న అక్షరాన్ని బ్రాకెట్టులో గుర్తించండి.

1. నక్క ఎలాంటిది ? ( )

(క) జిత్తులమారి (గ) మోసకారి (చ) అత్యాశ గలది

2. నక్క మాంసం ముక్కను దీనితో కరుచుకొంది. ( )

(క) నోటితో (గ) ముక్కుతో (చ) కాళ్ళతో

3. ఆవలి ఒడ్డున ఏమి ఉన్నది ? ( )

(క) చచ్చిన పాము (గ) చచ్చిన జింక (చ) చచ్చిన ఏనుగు

4. నక్క నీటిలో ఎలా వెళ్ళింది ? ( )

(క) పరుగెత్తుకుంటూ (గ) నడచుకుంటూ (చ) ఈదుకుంటూ

VII. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. నక్క ఎక్కడ ఉండేది ?
2. నక్క దేనిని చూచి తన అదృష్టం అనుకొంది ?
3. నీటిలో ఉన్న మొసలి ఏమి చేసింది ?
4. ఈ కథలోని నీతి ఏమిటి ?

VIII. ఇచ్చిన అక్షరాలతో ప్రారంభమయ్యే పదాలు ఐదు రాయండి.

క ట మ

1.
2.
3.
4.
5.

IX. ఈ క్రింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1. అత్యాశ :

2. అదృష్టం :

3. అమాంతం :